


సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీకి పిలుపు..


తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




మెడికల్ కాలేజీకి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 77 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శనివారం 16 మార్చి 2024



# నేడు మోగనున్న ఎన్నికల నగారా

- షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు

**న్యూఢిల్లీ,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించను ంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే

వివరాలు 2లో



# 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యం

## సికింద్రాబాద్‌లో పర్యటించిన నరేంద్ర మోడీ, కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మరోసారి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి బీజేపీ తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించబోతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో మజ్లిస్?పార్టీని, అసదుద్దీన్ ఒవైసీని ఓడించి బీజేపీ జెండా ఎగురవేస్తాం. పార్లమెంటు ఎన్నికలకు బీజేపీ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వచ్చే ఎన్నికలు ధర్మ యుద్ధం లాంటివి. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. దేశం కోసం, ధర్మకోసం, ప్రజల సంక్షేమం కోసం గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. వచ్చే 5 సంవత్సరాలు మరింత అంకితభావం, సేవాభావంతో పని చేస్తాం. దేశ ప్రజలు కూడా మోదీని మరోసారి ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. ÷-వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాం. దేశంలోని అన్ని సామాజికవర్గాల ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మోదీకి ప్రత్యామ్నాయంగా దేశంలో ఏ పార్టీ కూడా సమర్థత కలిగిన వ్యక్తిని ప్రజల ముందు చూపించే పరిస్థితి లేదు. మోదీ నాయకత్వంలో ప్రజలకు మరో 5 సంవత్సరాలు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కొనసాగిస్తాం. వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 సెక్టార్ల ద్వారా దేశంలో పని చేయబోతున్నాం. మహిళలు, యువకులు, రైతులు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం. బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని' ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోరారు.

# బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

- నాగర్ కర్నూలు, హైదరాబాద్ కేటాయింపు
- నాగర్ కర్నూలు నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ
- ఇరు పార్టీల అంగీకారంతో కెసిఆర్ ప్రకటన



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బిఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు బిఎస్పీ అధినేత్రి

వివరాలు 2లో

# అమితాబ్‌కు అనారోగ్యం

## - ఆస్పత్రిలో చేరిక




# కవిత అరెస్ట్ సక్రమమే....

- ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్
- పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు
- స్పష్టం చేసిన ఇడి అధికారులు



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ - పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్‌సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం -2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని

వివరాలు 2లో

# ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు శు క్రవారం స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి రాష్ట్రపతి ముర్ము నగర శివారులోని కన్హా శాంతి వనానికి వెళ్లనున్నారు. అనంతరం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని రాష్ట్రపతి ప్రారంభించనున్నారు. ప్రపంచ దేశాల నుంచి ఆధ్యాత్మికవేత్తలు హాజరుకానున్న ఈ సమ్మేళనంలో రాష్ట్రపతి తన సందేశాన్ని వినిపించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి రాజ్ భవన్‌కు చేరుకొని శు క్రవారం రాత్రి ఇక్కడే బస చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళిక

- అటవీ, పర్యాటక శాఖ కలిసి పని చేయాలి
- ఉద్యోగుల సాధారణ బదిలీలపై వేసవిలోనే నిర్ణయం
- ఐఎఫ్ఎస్‌ల ఖాళీల భర్తీకి కేంద్రానికి విజ్ఞప్తి
- అటవీ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ, పర్యాటక శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా వైవిధ్యమున్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. రెండు విభాగాలు సంయుక్తంగా పర్యాటక ప్రాజెక్టుల ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. అటవీ అందాలు, వన్య ప్రాణులు, వలస వచ్చే విదేశీ పక్షులు, విభిన్న జీవ వైవిధ్యమున్న ప్రాంతాలు, హెరిటేజ్ ప్రదేశాలు, సంస్కృతికి అద్దం పట్టే ప్రాంతాలన్నింటినీ గుర్తించి, వాటిని అభివృద్ధి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణలో అడవులతో ముడిపడి ఉన్న ప్రకృతి అందాలను, పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ స్థాయి

వివరాలు 2లో

# ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు సాధించేలా ప్రతిపాదనలు రూపొందించాలని, అందుకు అవసరమైన కృషి చేయాలని అన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా కన్సెల్టెన్సీలను నియమించి ప్రతిపాదనలు తయారు చేయించాలని చెప్పారు. ఉత్తర తెలంగాణలో కవ్వాల్, దక్షిణ తెలంగాణ వైపు అమ్రాబాద్ టైగర్ రిజర్వు ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సిఎం రేవంత్ సూచించారు. వన్య ప్రాణులకు హాని కలిగించకుండా ప్రత్యేక పర్యాటక విధానం తయారు చేయాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లోనే పర్యాటకులు విడిది చేసేలా ప్రాజెక్టులు కూడా ఉన్నాయని, వాటిని అధ్యయనం చేసి, అక్కడ అనుసరిస్తున్న రక్షణ, భద్రత చర్యలను రాష్ట్రంలోనూ అమలయ్యేలా చూడాలని తెలిపారు.ం

# కవిత అరెస్ట్ సక్రమమే...

(మొదటి పేజీ తరువాయి)


సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని కోరిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భాను ప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్ కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను కాసేపట్లో దిల్లీకి తరలించనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విస్తారా లో రాత్రి 8:45 నిమిషాలకు కవితను దిల్లీకి తీసుకెళ్లనున్నారు.

# అమితాబ్‌కు అనారోగ్యం

## - ఆస్పత్రిలో చేరిక


**ముంబై, మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేర్చారు. ఆ ఆసుపత్రి వైద్యులు అమితాబ్‌కి ఆంజియోఎ÷-లాస్టీ చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సమాచారానికి సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగానే ఆంజియోప్లాస్టీ జరిగిందని.. ప్రస్తుతం అమితాబ్ కోలుకుంటున్నారని పలు నివేదికలు పేర్కొన్నాయి. అయతే బిగ్‌బీ సోషల్‌మీడియాలో యాక్టివ్‌గానే ఉన్నారు. తాజాగా ఆయన 'ఎప్పటికీ కృతజ్ఞతతో' ఉంటా' అని రాసుకొచ్చారు. బహుశా తన అనారోగ్యానికి సంబంధించిన విషయాన్ని అభిమానులకు తెలియజేయడానికే అమితాబ్ ఇలా పోస్టు పెట్టి ఉంటారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# కవిత అరెస్ట్.. బిజెపి, కాంగ్రెస్‌కు శిక్ష తప్పదు: హరీశ్ రావు వార్నింగ్...



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. కవిత అరెస్ట్ పై బిఆర్ఎస్ నేత హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. కవిత అరెస్టుపై సుప్రీంకోర్టులో ఎదుర్కొంటామన్నారు. సుప్రీంకోర్టులో ఇచ్చిన మాటకు విరుద్ధంగా ఈడీ వ్యవహరించిందని హరీశ్ రావు మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగానే కవితను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను ఈడీ అరెస్ట్ అంశంపై సుప్రీంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.కవితను అంత అత్యవసరంగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అప్రజాస్వామిక చర్యలకు నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేపడతామన్నారు. దుర్మార్గ చర్యను బిఆర్ఎస్ ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటుందని హరీశ్ హెచ్చరించారు. దుర్మార్గ చర్యలపై బిజెపి, కాంగ్రెస్ కు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని.. కవిత అరెస్టుపై న్యాయపరంగా పోరాటుతామని ఆయన తెలిపారు. అక్రమ అరెస్టులకు నిరసనగా ఉద్యమిస్తామన్నారు. పోరాటాలు, అక్రమ కేసులు ఎదుర్కోవడం తమకు కొత్త కాదని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కవిత అరెస్ట్.. ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వివాదం..



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇవ్వాల (శుక్రవారం) మధ్యాహ్నం నుంచి దాదాపు నాలుగైదు గంటలపాటు ఈడీ, ఐటీ అధికారులు ఎమ్మెల్సీ కవిత నివాసంలో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో సాయంత్రం కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.కాగా, కవితకు నోటీసులు, అరెస్ట్ సమాచారం అందుకున్న కేటీఆర్, హరీష్ రావు ఆమె నివాసానికి చేరుకున్నారు. కవితను ఈడీ అధికారులు ఢిల్లీకి తరలించనున్న నేపథ్యంలో వారితో కేటీఆర్ వాగ్వివాదానికి దిగారు. అధికారులు నిబంధనలను అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కవిత అరెస్ట్ అక్రమమని కేటీఆర్, హరీష్ రావు ఆరోపించారు.ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయకూడదంటూ సుప్రీంకోర్టుకు మాట ఇచ్చిన తర్వాత కవితను ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారని అధికారులను కేటీఆర్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో చెప్పిన మాటను ఎందుకు తప్పుతున్నారు, తరువాత మీరు కోర్టు నుంచి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను కేటీఆర్ హెచ్చరించారు. కావాలని శుక్రవారం వచ్చి కవితను అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

# సిఎం సెక్యూరిటీ నంబర్ ప్లేట్ల మార్పు

## టిఎస్ స్థానంలో టిజి తగిలింపు



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో శుక్రవారం నుంచి వాహననాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సీరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.

# ఇడి విచారణకు సహకరించాలి

## - కవితకు కిషన్ రెడ్డి సూచన



**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. శుక్రవారం నాడు ఈడీ, ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాల అనంతరం కవితకు అరెస్ట్ నోటీసులిచ్చిన ఈడీ.. అదుపులోనికి తీసుకుంది. అయితే ఈ విషయంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈడీ విచారణకు కవిత సహకరించాలని సూచించారు. ఇన్నాళ్లు విచారణకు సహకరించకుండా కవిత తప్పించుకుని తిరిగారని అన్నారు. సహకరించలేదు కాబట్టే.. ఈడీనే ఆమె ఇంటికి వెళ్లి అరెస్ట్ చేసిందని తెలిపారు. కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. విచారణ సంస్థలు తమ పని తాము చేసుకుని పోతాయని కిషన్‌రెడ్డి అన్నారు. కవితపై కక్ష సాధింపులకు దిగాల్సిన అవసరం బీజేపీ కి లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఈడీ విచారణకు ఆమె సహకరించాలని కోరారు. ఈడీ అధికారులు వారి పని వారు చేసుకుని పోతారని చెప్పారు. దేశంలో విచారణలు మెదటసారి జరగటం లేదన్నారు. ఈడీ దగ్గరున్న ఆధారాలను బట్టి విచారణలు జరుపుతారని ఈటల రాజేందర్ అన్నారు.

# టీజీపీఏ ఉమ్మడి రీజియన్ జిల్లా బాడీ సమీక్ష సమావేశం



**కరీంనగర్, మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** టీజీపీఏ ఉమ్మడి ప్రాంతీయ కార్యాలయం, కలెక్టరేట్ ముందు, కరీంనగర్ లో నాలుగు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఆఫీస్ బెరర్లు మరియు కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం. రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ అనుమతితో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశంలో జిల్లా కమిటీల పటిష్టత మండల కమిటీలు ఏర్పాటు పాఠశాల కమిటీల ఏర్పాటు గురుకులాల ఆహార మరియు పరిసరాల పరిశుభ్రత వీటి నిర్మాణం పరిరక్షణ చేయాలి. అని తీర్మానించనైనది. తదనంతరం సంఘ నిర్మాణమే లక్ష్యంగా సంఘాన్ని బలోపేతం చేయడానికి సంగుపట్ల మల్లేశం ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తీసుకొని వారికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి బాధ్యతలను ఇవ్వడం జరిగినది. సమావేశంలో నాలుగు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు నగునూరు చందు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సిలుముల సంజు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కొండి సత్యం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కే లింగమూర్తి పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# బిఎన్ స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధిద్ధాం

## - ఆల్ ఇండియా ఒబిసి జాక్ పిలుపు

**సూర్యాపేట, మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ తొలితరం కమ్యూనిస్ట్ విప్లవకారుడు బి ఎన్ స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, తిరుమలగిరి మాజీ ఎం.పి.పి. తాటికొండ సీతయ్య, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కోత్తగట్టు మల్లన్న లు అన్నారు. చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర సోమవారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చేరుకుంది. ఈటూర్ ప్రగతినగర్ బి ఎన్ స్మృతివనం వద్ద తుంగతుర్తి మాజీ ఎం.పి.పి. తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో మాజీ ఎం.పి, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు, సామాజికన్యాయ స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ బీమ్ రెడ్డి నర్సింహారెడ్డి (బి ఎన్) 101 వ జయంతి కార్యక్రమానికి హాజరై ఆయనకు నివాళులు అర్పించి మాట్లాడారు. బి.ఎన్ స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాట సాధిస్తామని నిందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ ఛైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, నాయకులు ఎర్ర శ్రీహరి గౌడ్, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, చెన్న శ్రావణ్ కుమార్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, ఎలగందుల మల్లేశ్ నేత, కొండా స్వామి గౌడ్, చిలుకల లింగయ్య యాదవ్, కొనపూరి పరమేష్, పత్తేపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# నేడు మోగనున్న ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

(మొదటి పేజీ తరువాయి)

మాయావతి కూడా అంగీకరించింది. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు. ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తారు. హైదరాబాద్‌లో ఎవరన్నది బిఎస్పీ ప్రకటించాల్సి ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్యజహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోరవర్ధన్ రెడ్డి, ఖమ్మం- నామా నాగేశ్వర్‌రావుమహబూబాబాద్- మాలోత్ కవిత, కరీంనగర్- బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్‌మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి- రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్- ఆత్రం సక్కులను ప్రకటించారు. ఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. వంద రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. రుణమాఫీని అటకెక్కించిందని... రుతుభరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి పథకాల ఊసెత్తడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భర్తీచేసిన 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. తాగునీళ్లకు కరువొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదన్న బీఆర్ఎస్ నేతలు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమ వుతుందని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో ... మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధ ప్రకటనలతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ భీడు భూములతో దర్శనమిస్తుంది. కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లు తున్నారు. అర్థరాత్రి కరెంటు కోసం రైతులు పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అని విమర్శించారు. 'బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోగలం. నాగర్ కర్నూలు ఎంపీ స్థానాన్ని గెలిపించి కేసీఆర్‌కి బహుమతిగా ఇద్దాం అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని సిఎం చెప్పారు. ఈ ఇఫ్తార్ విందులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

**- హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి**



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే ఇతివృత్తం తీసుకుందన్నారు. పెరుగుతున్న ఆహార కల్తీని నిరోధించాల్సిన అవసరముందన్నారు. ఆహార కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార కల్తీ, వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలని, వినియోగదారుల హక్కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. ప్రతి వస్తువు ఆన్లైన్లో లభిస్తున్నాయని, ఈ క్రమంలో ఆన్లైన్లో కూడా నాణ్యత లేని వస్తువులు, మోసాలు జరుగుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించుకుంటే ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చన్నారు. ప్రజల హక్కులకు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వినియోగదారుల సంఘాల సహకారం తీసుకుంటామన్నారు. కన్స్యూమర్ ఫోరమ్స్ వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల అభినందనలు తెలియజేశారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం సెల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఏఎస్వో నరసింహారావు, డిటీలు రోజా రాణి, కృష్ణ, రమేష్, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జీడబ్ల్యూఎంసీ కాజిపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు రతన్ సింగ్ ఠాకూర్, ఓరుగల్లు కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తేరాల యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శంకుస్థాపన





**హనుమకొండ ప్రతినిధి, మార్చ్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ 29 వ డివిజన్ రామన్నపేటలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన గ్రేటర్ వరంగల్ 29 వ డివిజన్ రామన్నపేటలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. డివిజన్ లో 30 లక్షల నిధులతో వాసవి కాలనిలో డ్రైన్స్ కల్వర్ట్స్ కొండబత్తుల యుగేందర్ రెడ్డి ఇంటి వద్ద సిసి రోడ్డు నిర్మాణం, ఎస్.సి. కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులు 12 మందికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి లబ్దిదారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో ఈ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డివిజన్ లో పలు కాలనీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అతి త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేబడతామని డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చి తిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొ రేటర్ బుద్ధ జగన్, సయ్యద్ రఫీ, జి. మహేష్, మాజీ కార్పొరేటర్ తోట నవీన్, సయ్యద్ అజగర్, సయ్యద్ హలీం, సంద్ర అశోక్, నలిగంటి వినయ్, కె, నగేష్, ఎన్ శ్రీనివాస్, రావుల అరుణ్, ఎస్,డి. సలీం, కె,. పద్మా, మున్సిపల్ డీ.ఈ లు ఏ.ఈ. లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ దయాకర్



**హనుమకొండ ప్రతినిధి,మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓరుగల్లులో బిఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్ లు తగులుతున్నాయి. పార్టీ ముఖ్య నేతల్లో ఒక్కొక్కరు మెల్లగా కారు దిగిపోతున్నారు. తాజాగా మరో ముఖ్య నేత బిఆర్ఎస్ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. శుక్రవారం హైదరాబాదులో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి కొండా సురేఖను, తన అనుచరులతో కలిసి వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దీంతో దయాకర్ బిఆర్ఎస్ ను వీడి చెప్పి కాంగ్రెస్ లో చేరడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిప్యూటీ మాజీ సీఎం తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. వారు సీఎం రేవంత్ రెడ్డిని కొద్ది రోజుల క్రితం కలిశారు. ఆ తర్వాత డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో పాటు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ చైర్ పర్సన్ అంగోత్ అరుణతో పాటు ఇద్దరు కౌన్సిలర్లు, పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణతోపాటు కొందరు కౌన్సిలర్లు, నడికూడ, టేకుమట్ల జడ్పిటిసిలు, కొందరు సర్పంచులు కారు దిగి హస్తం పార్టీలో చేరిపోయారు. వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, భూపాలపల్లి, పరకాల, వరంగల్ పశ్చిమ తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి నేతల వలసలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కారు దిగి కమలం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే ఎంపీ పసునూరి దయాకర్ సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయంగా ఆసక్తి కలిగిస్తోంది. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తనకు వరంగల్ నుంచి పోటీ చేయడానికి మరోసారి అవకాశం కల్పించకుండా కడియం కావ్యకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దయాకర్ సీఎం రేవంత్ రెడ్డిని కలవడం హాట్ టాపిక్ గా మారింది. దయాకర్ ఇక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడమే తరువాయని తెలుస్తోంది.

# హసన్‌పర్తిలో పలు రోడ్లు, డ్రైనేజీలకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**హసన్‌పర్తి, మార్చి 15(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో సి.సి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి అనంతరం గుంటూరు పల్లె గ్రామంలో 4లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి అనంతరం నాగారం గ్రామంలో 10 లక్షల రూపాయలు సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి అనంతరం సీతంపేట గ్రామంలో 5 లక్షల రూపాయలు సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి అనంతరం 13.50 రూపాయల తో సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి అనంతరం ఎల్లపూర్ గ్రామంలో 13.5 లక్షలు రూపాయల జయగిరి గ్రామంలో 3లక్షల రూపాయలతో సిసి రోడ్ మరియు వాటర్ బోర్ల గురించి 2 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి అనంతరం అన్నాసాగర్ గ్రామంలో 12 లక్షల రూపాయలతో సి.సి రోడ్ల మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి అనంతరం మడిపల్లి గ్రామంలో 7.5లక్షల రూపాయలతో సిసి రోడ్డు శంకుస్థాపన చేసి మరియు ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేసి పరీక్షలు బాగా రాయాలని ఆల్ ద బెస్ట్ చెప్పి వారికి మనోధైర్యం కల్పించిన గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు హనుమకొండ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్ళపల్లి తిరుపతి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్ వివిధ గ్రామాల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అంజిరెడ్డికి అరుదైన చికిత్స

**- హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్**




**వరంగల్ ప్రతినిధి,మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో వరంగల్ జిల్లాకు చెందిన అంజి రెడ్డికి ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ నేతృత్వంలో లో అరుదైన చికిత్స విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నక్కలగుట్ట లో యశోద హాస్పిటల్స్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డాక్టర్ విశ్వేశ్వరన్ మాట్లాడుతూ.. అంజి రెడ్డి కి కఠినమైన బ్రోంకోస్కోపీతో పాటు బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరచడం జరిగిందని, యశోద హాస్పిటల్స్ వచ్చిన తరువాత ట్రాకియోస్టోమీ నుండి పూర్తిగా తొలగించబడ్డాడని, తర్వాత ఎప్పటిలాగే తన రోజువారీ కార్యకలాపాలన్నీ చేసుకోగలుగుతున్నారని డాక్టర్ విశ్వేశ్వరన్ అన్నారు. అదే విధంగా డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రహ్మణ్యం , యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ నుండి న్యూ ఢిల్లీలోని ప్రతిష్టాత్మక సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ నుండి డి ఎం పల్మోనాల్జీ మరియు క్రిటికల్ కేర్ విభాగంలో బంగారు పతకాన్ని పొందారు. ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మనరీ ప్రక్రియల కోసం మలేషియాలో శిక్షణ పొందాడు. అనేక జాతీయ, అంతర్జాతీయ పల్మో సమావేశాలలో తరచుగా ఆహ్వానించబడే అధ్యాపకుడు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.!



**హనుమకొండ, మార్చి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రజక న్యాయ వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున హన్మకొండ జిల్లా వడ్డేపల్లి లో రజకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక రజక న్యాయ వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సమ్మయ్య మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేయాలని నిర్ణయించడం రజక సంఘం స్వాగతిస్తుంది. రజకుల రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం నిధులు మంజూరు చేసి రజక కులస్తుడిని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి రజకుల అభివృద్ధిని కాంక్షించాలని సమ్మయ్య ఆశాభావం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించి రజకుల మద్దతును కూడగట్టేందుకు కృషి చేయాలని, అలాచేస్తే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తం గా తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎంపీ లను గెలిపించడానికి కృషి చేస్తామని సమ్మయ్య కాంగ్రెస్‌కి తెలంగాణ ప్రభుత్వానికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపాటి శేఖర్ నాగవెల్లి సారంగపాణి . రామస్వామి .కండే రావుల తిరుపతి. గుడికందుల రుద్రాక్ష .మడికంటిసంపత్ .బోగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 1వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ శంకుస్థాపన





**హనుమకొండ ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో సి.సి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా పెగడపల్లి గ్రామంలో సి.సి రోడ్డు రూ.10లక్షల రూపాయలతో నిర్మించబోతున్న పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణకుమారి, 1వ డివిజన్ చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, రైతు రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక చేయూత



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా.. శుక్రవారం హసన్పర్తి మండలం 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్‌లో ప్రభుత్వ హైస్కూల్లో టెన్త్ క్లాస్ విద్యార్థిని, విద్యార్థులకు వరంగల్ పార్లమెంట్ వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ పోలపాక అశోక్ టెన్త్ క్లాస్ పరీక్ష రవాణా చార్జీల కింద ఆర్థిక సాయం చేసి స్టూడెంట్ అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం.. జిల్లా నాయకులు మండల, డివిజన్, గ్రామ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ ఆర్‌టిఓ కార్యలయంలో 33 అప్లికేషన్స్

**హసన్‌పర్తి, మార్చి 15(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ లోని చింతగట్టు గుట్ట సమీపంలో జిల్లా ఆర్ టి ఓ కార్యాలయం లో ఈ రోజు వాహన రిజిస్ట్రేషన్ టి యస్ నుండి టి జి కి మారే ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ రోజు కొత్త వాహనాలకు 33 అప్లికేషన్లు (ఫాన్సీ నంబర్లను) రిజర్వ్డ్ చేసుకున్నట్లు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమేశ్ రాథోడ్, కిషోర్ బాబు తెలిపారు. వీటి ద్వారా ప్రభుత్వానికి మొత్తం 2,30,000 రూ.. ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.



# సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**సిరొల్,మార్చ్15(పిసిడబ్ల్యూన్యూస్):** మండలం కాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ సహకారంతో ఎన్ ఆర్ జీస్ నిధుల నుండి మంజూరైన 15 లక్షల సీసీ రోడ్డు పనులను నేడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి రాజమణి లు ప్రారంభించారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ , సహకారంతో అనేక సీసీ రోడ్లు,సైడ్ కాలువలు చేపించడం జరుగుతుందని అని అన్నారు.రాబోయే రోజుల్లో ఇంకా ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని, ప్రజల సహకారం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘువీర్, కరోబార్ రాగం బాబు, బిల్యా నాయక్ తండ మాజీ సర్పంచ్ కేలోత్ సురేష్, ఎంపిటిసి బోడ మంగ్య నాయక్ , కొత్త కొండ అనిల్, పొద్దుటూరి సత్యనారాయణ, రేపాల వెంకన్న, గోల్కొండ వీరన్న, జోగి నరేష్, జక్కోజు రమేష్, మాజీ ఎంపిటిసి చింతమల్ల పెద్ద మల్లయ్య, పులుసాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజలో మంత్రి పొన్నం ప్రభాకర్



**గంగాధర,మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కొరకు భూమి పూజ చేసి ప్రారంభించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ కార్యాక్రమంలో : కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను 27 మంది లబ్ధిదారులకు అందజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, గంగాధర, బోయినిపల్లి, మండలాలకు సంబంధించిన కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను 18 మంది లబ్ధిదారులకు అందజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద కోమటి పల్లిలో దొంగల బీభత్సం

### - ఇద్దరు రైతుల విద్యుత్ మోటార్లు చోరీ

**చిట్యాల, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్ద కోమటీ పల్లి గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇద్దరు రైతులు వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను గురువారం రాత్రి దొంగిలించినట్లు బాధిత రైతులు జక్కుల రమేష్, గండు కుమారులు.స్థానిక మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు విలేకరులకు తెలిపారు. రైతులందరూ అప్రమత్తంగా గమనిస్తూ ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని.ఈ సందర్భంగా పోలీసులు సూచించినట్లు బాధిత రైతులు తెలిపారు.



# పరకాల మండల పరిధిలో మానవ హారం

### - మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు









**పరకాల, మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ననుసరించి పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మానవ హారం ఏర్పాటు చేయడం జరిగింది. వెల్లంపల్లి మరియు పోచారం గ్రామాలలో యంపిడిఓ, సీఐ, యంపిఓ లు హాజరైనారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని అలాగే తప్పకుడా ఓటు హక్కును వినియోగించుకోవాలని విధ్యార్థులకు ఇంట్లో పెద్దలకు అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది. అనంతరం తెలంగాణ ఓటరు సంకల్ప పత్రము చదివి చెప్పడం జరిగింది. తహసీల్దారు ఏవీ బాస్కర్, సీఐ రవిరాజ్, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీధర్ ఎలక్షన్ డిటి ఆర్ఐ శివ పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్‌ను ప్రకటించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



**గంగాధర,మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మడ్లపెల్లి శ్రీనివాస్ మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటుకు మంత్రిమండలి తీర్మానం చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి మున్నూరు కాపు సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. చొప్పదండి నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మడ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు గురించి ప్రభుత్వాలకు విన్నవించిన పట్టించుకోలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకొని మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కు మంత్రి మండలి ఆమోదం తెలపడం శుభ పరిణామం అని అన్నారు. ఎందుకు సహకరించి న మంత్రి మండలికి మున్నూరు కాపు ప్రజాప్రతినిధులకు , ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస గారికి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాన్య శ్రీ కాన్సిరాం 90వ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**చిట్యాల, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాన్యశ్రీ కాన్షిరాం గారి 90 వ జయంతి.. వేడుకలు చిట్యాల మండల కేంద్రంలో. అంబేద్కర్ యువజన సంఘము.మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీక్రిష్ణ పాల్గొనీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశిలి ఓటు హక్కుతో నే రాజ్యన్ని పరిపాలించవచ్చని ఓటును అమ్ముకోవ్వద్దని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కళాకారుల.ఐక్య వేదిక అధ్యక్షులు గూడెపు రజినీకాంత్, జానపదగేయ రచయిత దాసారపు నరేష్, బానోత్ రాజు. నాయక్,అంబేద్కర్ సంఘ నాయకులు. కట్కూరి శ్రీనివాస్, ,గుర్రపు రాజమౌళి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షులుగా జంగిలి హరిప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**కురవి,మార్చ్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ కురవి మండల నూతన అధ్యక్షులుగా జంగిలి హరిప్రసాద్ యాదవ్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా పడాల మల్లయ్య యాదవ్ ను కురవి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లిజిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ మాట్లాతూ,యాదవ జాతి కోసం పోరాడ వలసిన అవసరం ప్రతి ఒక్క యాదవులపై ఉన్నది, యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి ఐక్యమత్యం తోనే మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది కురవి మండల కేంద్రం లో యాదవ సంఘం భవనం ఏర్పాటు చేయాలని అలాగే యాదవ రాజ్యాధికారం కోసం మీ వంతు కృషి చేయాలని మన బానిసత్వాన్ని మనమే వదులుకోవాలని మన హక్కుల కొరకు మన శక్తినంత కూడ కొట్లుకొని పోరాడాలి ఓ యాదవ యువత మేలుకో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓట్లు వేయడమే కాదు పోటీలో పాల్గొని రాజకీయాల్లో మార్పుకు కృషి చేయాలి అని రాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ పి వై ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాకేష్ యాదవ్ మానుకోట పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవి యాదవ్ కురవి మండల ప్రధాన కార్యదర్శి నద్దునూరి లింగయ్య యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎల్లావుల ఉపేందర్ యాదవ్ ఉపాధ్యక్షులు కొండా లింగన్న యాదవ్ కోశాధికారి బెంగురీ భద్రయ్య యాదవ్ కార్యదర్శిగా గజ్జి భిక్షం ప్రచార కార్యదర్శి అవిరాబోయిన వీరన్న యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ గా సురేష్ యాదవ్ గౌరవ సభ్యులు ఉపేందర్ యాదవ్ ఎర్రబల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# శిలా ఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - సీపీని కలిసిన వినతిపత్రం అందజేసిన నేతలు



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కోరారు. హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయం వద్ద సీపీని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పార్టీ నాయకుల శిలాఫలకాలను ధ్వంసం చేశారని, నియోజకవర్గ శాసనసభ్యుల అధికార నివాసం ( క్యాంప్ ఆఫీస్ ) వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవం నాటి శిలాఫలకాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశారని, అంతేకాకుండా ఇటీవల వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలియజేశారు. బిఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కాగా సీపీని కలిసిన వారిలో మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఎల్లావుల లలితా యాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్ రావు, విజయ లక్ష్మీ సురేందర్, రాజు లోహిత, నాయకులు కుమార్ యాదవ్, పరుశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని గ్రామ యువత సద్వినియోగం చేసుకోవాలి

### - అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ



**సుల్తానాబాద్, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం ని అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంని గ్రామ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపీపీ బాలాజీ రావ్ మాట్లాడతు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచడమైనది అన్నారు. కావున అందరూ సద్వినియోగం చేసుకొని రాబోయే పరీక్షలలో రాణించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దివ్యదర్శనరావు, ఎంపీటీసీ పులి అనూష ఎంపీవో ఫయాజ్ అలీ, సెక్రటరీ ప్రశాంత్, గ్రామంలోని యువత తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎస్సిఆర్పి సిసి రమాదేవి ఆధ్వర్యంలో విద్యా కమిటీ ఎన్నిక



**చిట్యాల, మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గోపాలపూర్ గ్రామం ప్రైమరీ మరియు హై స్కూల్ లో ఐకేపీ సీసీ రమణాదేవి గారి ఆధ్వర్యంలో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ వేసుకోవడం జరిగింది, ఈ కమిటీకి అధ్యక్షురాలు సునీత చైర్ పర్సన్ గా నియమించగ, రెండు పాఠశాలల. ప్రధానోపాధ్యాయులు కో కన్వీనర్ లుగా ఉండగా, ప్రైమరీ స్కూల్ 1 క్లాస్ నుండి 15 మంది మహిళలను( సంఘాలలో వున్న వారిని) కమిటి సభ్యులుగా, హై స్కూల్ 6 నుండీ 9 క్లాస్ వరకు 12 మంది మహిళలను ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు. లు మహిందేర్, నర్సయ్య, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ఓంకార్. సుధాకర్, లింగమూర్తి, రాజ్ కుమార్, ఉప్పాల శ్రీను, బోగం మొగిలి. ఎండీ యాకూబ్ పాషా, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 2016 నుంచి.. పదిలో పరకాల గురుకులం పదిలం

### - పరీక్షలంటే భయం లేకుండా చేస్తున్న ప్రిన్సిపాల్ - స్పెషల్ క్లాసులు. పౌష్టికాహారం - ఫ్రెండ్లీ టీచర్లు బోధకులు





**పరకాల, మార్చి 15 (పీసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ప్రాంతంలోని మల్లక్కపేట గ్రామ సమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు పదిలో పదిలంగా ఉత్తీర్ణత సాధిస్తున్నారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా 2016 నుంచి సన్నద్దులు చేస్తున్నారు. ఫ్రెండ్లీ టీచర్లుగా ప్రిన్సిపాల్ శోభారాణి తో పాటు బోధకులు విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలకు సమాయత్తం చేస్తూ, ప్రత్యేక బోధన సమయంలో విద్యార్థులకు పౌష్టికారంతో కూడిన అల్పాహారం అందిస్తున్నారు. ఈ క్రమంలో పరీక్షలు అంటే ఇంతేనా భయపడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఈనెల 18 నుంచి జరిగే పరీక్ష లోను ప్రిన్సిపాల్ శోభారాణి తమ గురుకుల విద్యార్థులు 10/10 జిపిఏ సాధించాలనే లక్ష్యంతో తీర్చిదిద్దామని తెలిపారు.మల్లక్కపేట శివారులో గురుకుల కళాశాలలోని విద్యార్థినిలు నూరు శాతం ఫలితాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థులను ప్రేరేపించిన “ప్రేరణ”

**- విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన**





**రామడుగు, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగుమండలం వెదిర గ్రామంలో ఆల్ఫోర్స్ బాలుర ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులను ప్రేరేపించిన ప్రేరణ విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు.కల్పించడమే కాకుండా వాటిని కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించడం చాలా స్ఫూర్తిదాయకమని విజయాలను నమోదు చేయవచ్చని డా? కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి సమన్వయకర్త, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక దేశారాజ్పల్లిలోని ఒక ప్రైవేటు వేడుకా మందిరంలో విద్యార్థుల కేరింతల మధ్య “ప్రేరణ” పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వేడుకలను పలు సాంప్రదాయాలను పాటిస్తు, జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీలలో పాల్గొనడానికై తగిన ప్రోత్సహం అందించాలని అన్ని రకాలుగా వారికి తోడ్పాటును అందించినట్లయితే సంచలన విజయాలను నమోదు. చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు క్రికెట్ రంగాన్ని ఉదాహరణ తీసుకున్నట్లైతె పలు ప్రఖ్యాత క్రీడాకారులు కృషి చేసి దేశానికి చాలా గొప్పగా చేయూతనిస్తూరని ఉంటున్నారని చెప్పారు. విద్యార్థులు తల్లిదంద్రుల ఆశయాలను వమ్ము చేయకుండా తెలిపిన విషయాలను చేయాల్సిన పనులను ఎటువంటి ఆలస్యం లేకుండా చేయాలని సూచించారు.ముఖ్యంగా నేటి యువత ఉపాధి అవకాశాల పట్ల అవగాహన లేకపోవడం వలన అసాంఘీక కార్యక్రమాలను భానిస అవుతూ ఉజ్వల భవిష్యత్తునుకోల్పోవడమే కాకుండా ఆదాయపు మార్గాలను కూడా కోల్పోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. ఇవి తల్లితండ్రులు గమనించాలని చెప్పారు. నరేందర్ రెడ్డి ప్రత్యేక్ష పర్యావేక్షణలో విద్యార్థులు చదువుకోవడం చాలా అదృష్టమని చెప్పారు.కరీంనగర్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలబెడుతున్న నరేందర్ రెడ్డి ప్రత్యేకమైన అభినందన తెలియజేస్తు భవిష్యత్ లో మరిన్ని శాఖలను ప్రారంభించి విద్యారంగ అభివృద్ధికై కృషి చేస్తు ఇతరులకు ఆదర్శప్రాయులుగా ఉంటారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని కొనియాడారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను మాత్రమే సాధన చేయకుండా సమాజంలో వెలువడుతున్న పలు మార్పులను చోటు చేసుకునట్టువంటి సంచలనాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లి దండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చాలా చక్కటి ప్రణాళికలతో ముందంజలో ఉండాలని చెప్పారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి నుండి కృషి రత్న అవార్డును గెలుచుకున్న మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి “శివ నృత్యం”, “దశావతారం”, “హిరణ్య సంహారం”, “మల్టికలర్ మల్టీడ్యాన్స్” మొదలగు నృత్యాలు చాలా ఆకర్షించాయి. వార్షిక ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన వారికి అతిధుల చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఖాళీ ఉన్న 327 పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు



**ఇల్లందు,15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 02/2024 మరియు 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు భర్తీ చేయుటకు 14.03.2024 గురువారం సాయంత్రం నోటిఫి కేషన్ జారీ చేశామని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు ఆర్.సి కే.బసవయ్య తెలియజేశారు. ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు :ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో మేనేజ్మెంట్ ట్రైనీ పోస్టులు 42, మేనేజ్మెంట్ ట్రైనీ(సిస్టమ్స్) పోస్టులు 7 మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ ఇంజనీర్ ట్రైనీ(జే.ఎం.ఈ.టి) పోస్టులు 100, అసిస్టంట్ ఫోర్మన్(మెకానికల్) ట్రైనీ పోస్టులు 9, అసిస్టంట్ ఫోర్మన్(ఎలెక్టికల్) పోస్టులు 24,ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలెక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 98 కలిపి మొత్తం 328 పోస్టులు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 02/2024 లో ఉన్నాయని,ఈ పోస్టులకు ఏప్రిల్ 15 తేదీ నుంచి మే నెల 05 వ,తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం ఏప్రిల్ 15 తేదీ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్లో https://scclmines.com పూర్తి వివరాలు ఉంటాయని తెలిపారు.అంతర్గత (ఇంటర్నల్) పద్ధతిలో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు : ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో మైనింగ్ గ్రాడ్యుఎట్ ట్రైనీ పోస్టులు 22, అండర్ మేనేజర్ పోస్టులు 20, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు 06, మరియు నాన్- ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో జూనియర్ అసిస్టంట్ పోస్టులు 360,జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జేఎంఈటి) పోస్టులు 100 , అసిస్టంట్ ఫోర్మన్(మెకానికల్) ట్రైనీ పోస్టులు 10, అసిస్టంట్ ఫోర్మన్(ఎలెక్టికల్) పోస్టులు 25,ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 123, ఎలెక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులు 133,వెల్డర్ ట్రైనీ పోస్టులు 14 కలిపి మొత్తం 813. ఈ అంతర్గత (ఇంటర్నల్) నోటిఫికేషన్ ఇందులో ఉన్నాయని,ఈ పోస్టులకు మార్చి 20 తేదీ నుంచి 30 వ,తేదీ వరకు ఆన్ లైన్లో దర ఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం మార్చి 20 వ తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్సైట్లో https://scclmines.com చూడవచ్చని తెలిపారు.ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ మరియు ఆర్.సి కే.బసవయ్య మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్టర్నల్) 327 పోస్టులకు మరియు అంతర్గత అభ్యర్థుల కొరకు 813 పోస్టుల కొరకు నోటిఫికేషన్ జారీచేశామని,ఇవే కాక 06.03.2024 వ, తేదీన అంతర్గత అభ్యర్ధుల కొరకు 173 పోస్టుల కొరకు మరియు గత నెలలో సింగరేణి సంస్థ లో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి తేదీ 22.02.2024 నాడు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం విడుదల చేశామని తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం కలిపి ఎక్స్టర్నల్ అభ్యర్థులకు 600 పోస్టుల కొరకు నోటిఫికేషన్ ఇచ్చామని,సంస్థ లో ఖాళీ గా ఉన్న 1241 అంతర్గత(ఇంటర్నల్) పోస్టులను గాను ఇప్పటి వరకు 986 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేశామని,ఈ రోజు 60 ఈ.పి ఆపరేటర్ పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదే విధముగా ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 200 పోస్టులను ప్రమోషన్స్ పద్ధతిలో అతి త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ఈ పోస్టులన్నీ వ్రాత పరీక్షా ఆధారముగా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ మరియు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏ.సి.బి లేదా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ కి తేలేయ జేయాలని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ పేర్కొన్నారని తెలిపారు.

# సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీకి పిలుపు..

**- విద్యార్హతలున్న బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లకు గొప్ప వరం!**

**- 10 రకాల అధికార, 9 రకాల టెక్నికల్ పోస్టుల భర్తీకి ఆహ్వానం!**

**- సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎం.డీ ఎన్. బలరామ్**



**ఇల్లందు, 15(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్ లుగా, జనరల్ మజ్దూర్లుగా భూగర్భగనుల్లో పని చేస్తున్న విద్యావంతులైన యువ కార్మికులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందటానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది.వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ కోసం సంస్థలో పని చేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హెూదా పోస్టులు కాగా, 782 టెక్నీషియన్ మరియు కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి.కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భ గనులలో బదిలీ వర్కర్లుగా,జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది.గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఏ పని ఉంటే ఆ పని చేయడానికి ఈ బదిలీ వర్కర్ లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ,పీజీ పూర్తి చేసిన వారు,ఇంజనీరింగ్ లో డిగ్రీ,పీజీ చేసినవారు, పాలిటెక్నిక్ డిప్లమో, ఐటిఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు. వీరంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తున్నారు.ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యా అర్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం జరిగింది. దీనిపై సంస్థ చైర్మన్ మరియు ఎం.డీ ఎన్. బలరామ్ కేవలం 20 రోజు ల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలు గల కార్మికులకు గొప్ప వరం లాంటివి. ఎంతో కాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి దరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ ప్రకటించిన ఇంటర్నల్ ఉద్యోగాలలో అధికార పోస్టులకి ప్రకటించిన వాటిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ జే. ఎమ్.ఈ.టీ పోస్టులు 100, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు,జూనియర్ మెకానికల్ పోస్టులు 28,జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ 21 పోస్టులు, మైనింగ్ గ్రాడ్యుయేట్ 22 పోస్టులు,అండర్ మేనేజర్ 20 పోస్టులు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 6 పోస్ట్ లు ఉన్నాయి. అలాగే కార్మికుల కేటగిరి నుండి ఏకంగా 782 పోస్టులు ఉన్నాయి.వీటిలో క్లర్కుల పోస్టులు 360, ఎలక్ట్రీషియన్ ట్రైని 133 పోస్టులు,ఫిట్టర్ ట్రైని 123 పోస్టులు ఇంకా పలు ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ బలరామ్ కార్మికులకి పిలుపునిచ్చారు. ఇచ్చిన రెండు నోటిఫికేషన్ల లో తగిన అర్హత గల ఉద్యోగాలకు ఇన్- సర్వీస్ కార్మికులు దరఖాస్తులు పెట్టుకోవడం ప్రారంభించారు.599 ఎక్స్టర్నల్ పోస్టుల్లో కూడా అవకాశం ఉంది.ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా కూడా 599 పోస్టుల భర్తీకి రెండు ప్రకటనలు జారీ చేసింది. వీటిలో మొదటి ప్రకటనలో 272 ఉద్యోగాలు, రెండో ప్రకటనలో 327 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరింది. అయితే ఈ ఎక్స్టర్నల్ ఉద్యోగాలు కూడా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.ఈ విధంగా అనేక మంది ఇన్ సర్వీసు అభ్యర్థులు ఎక్స్టర్నల్ పరీక్షల లో కూడా తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం ఉద్యోగానికి దరఖాస్తు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విధంగా చూస్తే సింగరేణి సంస్థలో పనిచేసే ఇంటర్నల్ అభ్యర్థులకు 1585 ఉద్యోగాల కోసం పోటీపడి అవకాశం లభించిందని పేర్కొనవచ్చు. సాధారణంగా ఇతర కంపెనీలలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున ఇంటర్నల్ అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు పెద్ద ఎత్తున ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్లు జారీ చేశామని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి చదువులు డిగ్రీలు కలిగి ఉన్న ఇన్ సర్వీస్ కార్మికులకు ఇది గొప్ప అవకాశం అని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చర్లపల్లి గ్రామంలో మానవహారం



**నడికూడ,మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలం చర్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ అందరూ వీధుల లో ప్ల కార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించి, గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్వేత మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా స్వీప్ ఆధ్వర్యంలో ఈ యొక్క మానవహారం నిర్వహించడం జరిగిందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నిర్భయంగా, కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅచ్చ సుదర్శన్ మాట్లాడుతూ స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ప్రోగ్రామ్ కింద ఎలక్టోరల్ రోల్లో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్లో వారి ప్రస్తుత వివరాలను సరిదిద్దడం.మారిన మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం గురించి ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. స్వీప్ కార్యకలాపాలు కూడా నైతిక ఓటింగ్ గురించి ఓటర్లకు అందుబాటులో ఉన్న వివిధ ఆన్లైన్, ఆఫ్లైన్ సౌకర్యాల గురించి తెలియజేయడానికి ఉద్దేశించబడ్డాయి, ఓటు వేయడం ఎలా, ఎన్నికల సమయంలో అవినీతి పద్ధతులను నిరోధించడానికి ఎన్నికల యంత్రాంగానికి ఎలా సహాయం చేయాలి. సాధారణ ఓటర్లకు అవగాహన కోసం, స్వీప్ కార్యకలాపాలు అనుసరించబడ్డాయి. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్-ఢిల్లీ కార్యాలయం ద్వారా ప్రారంభించబడిందని అన్నారు.అనంతరం గ్రామస్తులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు యొక్క విలువను, ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, గ్రామ కార్యదర్శి శ్వేత,గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత కారోబార్ చంద్రమౌళి ,ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన



**గంగాధర,మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలో 150 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నూతన భవనానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ శంఖుస్థాపన చేసారుప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు



**నర్సాపూర్, మార్చి 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా వన దుర్గ భవాని ప్రెస్క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. వనదుర్గ మాత పేరు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా ప్రజల సమస్యలను వెలుగుతీస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మరియు ప్రభుత్వ అధికారులకు వారధిగా వారధిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కానీ హెల్త్ కార్డులు గాని రానివారికి తన వంతు కృషి చేస్తానని. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మెదక్ జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించడం జరిగింది. అదేవి ధంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సానుకూలంగా తెలియజేయడం జరిగింది.

# నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైని కలిసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా,మార్చి 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పస్రా ఎస్సై ఏ కమలాకరును మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కారించుకుంటు స్వాగతం చెప్పడం జరిగింది కార్యక్రమంలో ములుగు జిల్లా ఇంఛార్జి పసులది ముఖేష్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి శాంతి భద్రత పరిరక్షణకు పాటుపడాలని తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, గ్రామ కమిటీ అధ్యక్షుడు

**ములుగు జిల్లా,మార్చి 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామంలో వడ్డెర కుల సంఘానికి మరియు గోసంగి కుల సంఘానికి కమిటీ హాల్ శంకుస్థాపనకు విచ్చేస్తున్న మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా చల్వాయి గ్రామంలోని కమిటీ ఆలు కట్టే స్థలాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివరాత్రి బిక్షపతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల ప్రధాన కార్యదర్శి గ్రామ కమిటీ అధ్యక్షుడు మరియు సీనియర్ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## పురుగుల మందు తాగి యువకుడు మృతి




**శాయంపేట, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురుగుల మందు తాగి యువకుడి మృతి చెందిన ఘటన శుక్రవారం శాయంపేట మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం... మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సుమన్ (36) పురుగుల మందు తాగి యువకుడు మృతి వివరాల్లోకి వెళితే ఆరెపల్లి గ్రామానికి చెందిన ఎడ్లే. సుమన్ తండ్రి మోహన్ రావు,(36) కూలి అతను తన తల్లిదండ్రుల నుండి సంక్రమించిన భూమిని తన అన్న ఎడ్లే అర్జున్ కి250 000/–కి అమ్ముకున్నాడు. అందులో ఒక లక్ష రూపాయలు సుమన్‌కి ఇవ్వగా వాటిని మద్యానికి తన జల్సా లకి వాడుకొని కుటుంబాన్ని పట్టించుకోలేదు. మంగళవారం రోజున మిగతా ?1,50,000 అర్జున్ తీసుకొని వచ్చి తన తమ్ముని భార్య జ్యోతి కి ఇవ్వగా జ్యోతి తన భర్త సుమన్ కి ఇవ్వనందుకుగాను సుమన్ భార్య తో గొడవ పడి మద్యం మత్తులో పురుగుల మందులు తాగాడని తెలవడంతో గురువారం. రోజున వరంగల్ ఎంజీఎం హాస్పటలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందగా తన భార్య అయిన ఎడ్ల జ్యోతి దరఖాస్తు ఇవ్వగా శాంపేట ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 13 లక్షల రూపాయలు పలికిన సుల్తానాబాద్ తై బజార్ వేలం

సుల్తానాబాద్, మార్చి 15(పిసిడబ్ల్యూ న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ తై బజార్ 2024–25 సంవత్సరం వేలం పాట 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ కు దక్కిందని మునిసిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో తై బజార్ వేలం పాటను నిర్వహించారు. వేలం పాటకు హాజరైన ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా సర్కారు పాటకు అదనంగా 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ వేలం పాటలో దక్కించుకున్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో అదనపు కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా, మార్చి 15: (పిసిడబ్ల్యూ న్యూస్):**వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలనీ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో నూతనంగా ఏర్పడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని తెలిపారు.ముఖ్యంగా బ్యాంకు, వ్యక్తిగత వివరాలను, ఓటిపి లను ఎవరికి షేర్ చేయకూడదని, ఇలా చేయడం వల్ల ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్, మోసపూరితమైన చర్యలు,కేసులు అత్యధికంగా నమోదు అవుతున్నాయని అన్నారు.ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.తూకంలో మోసాలపై స్థానికంగా ఉన్న తూనికలు, కొలతల శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేయాలని,వారు చర్యలు తీసుకోని సందర్భంలో వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మొబైల్ ఓటీపీ షేరింగ్, గేమ్ యాప్స్, ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్ ఉపయోగించేటప్పుడు పరిశీలించడం, వినియోగదారుల హక్కులు, రక్షణ చట్టాలపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లైతే భవిష్యత్తులో వారు మోసపోకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలిపారు. తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోనీ,రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కుంట, పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్,జిల్లా లీగల్ మెట్రాలజి ఇన్స్పెక్టర్ కె.విశ్వేశ్వర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ, 2019 వినియోగదారులచట్టం ప్రకారం సీ.సీ.పీ.ఏ. (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ), సి.డి.ఆర్.సి (కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్)లు వినియోగదారులకు హాని, నష్టం జరిగినప్పుడు రక్షణ, చట్టబద్ధత కలిగిస్తాయని అన్నారు.వినియోగదారులు మోసపోకుండా, మోస పోయిన సందర్భంలో తీసుకోవల్సిన అంశాలపై సంభందిత అధికారులు ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ రూపొందించిన కరపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి,డివైఎస్.ఓ.సురేష్,ఆర్.టీ.వో రంగారావు,ఎల్.డి.ఎం.వెంకటేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారించకపోతే మనుగడ ప్రశ్నార్థకం

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**




**పెద్దపల్లి జిల్లా, మార్చి 15: (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్లాస్టిక్ (సింగిల్ యూజ్ ప్లాస్టిక్) ను సాధ్యమైనంతవరకు నివారించకపోతే భవిష్యత్తులో మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి అన్నారు.శుక్రవారం రోజున జిల్లా విద్యాశాఖ, నేషనల్ గ్రీన్ కోర్ ఎన్.జి.సి. (జాతీయ హరిత దళం) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాటిక (డ్రామా), ఏకపాత్రాభినయం పోటీలు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మాట్లాడుతూ గతంలో బట్ట సంచులు, స్టీల్,రాగి డబ్బాలు, మట్టి పాత్రలు వాడేవారని అప్పటి వారంతా ఆరోగ్యంగా ఉండి జీవితాన్ని ఆనందంగా గడిపారని, ఆ పరిస్థితులు తిరిగి రావాలన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ కారణంగా చిన్నపిల్లలు మొదలు పెద్దవారి వరకు ఎన్నో రుగ్మతలకు లోనవుతున్నారని,పర్యావరణం కాలుష్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు నాటక ప్రదర్శన, ఏకపాత్రాభి నయం ద్వారా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తూ సమాజానికి ఒక సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, ఎన్జీసీ జాతీయ హరిత దళం స్టేట్ ప్రాజెక్టు అధికారి బి.విద్యాసాగర్, జిల్లా జాతీయ హరిత దళం సమన్వయ అధికారి గూళ్ళ అంజన్ కుమార్, జిల్లా సెక్టోరియల్ అధికారులు ఐ.విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, జి.సి.డి.ఓ – కవిత, న్యాయ నిర్ణీతలుగా పి.సాధన, కే.మంజుల, కే.మహిపాల్ రెడ్డి, గైడ్ టీచర్స్, ఎన్.జి.సి., విద్యార్థినీ, విద్యార్థులు, సి.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**- జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**





**ధర్మారం, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పౌష్టికాహారం ప్రాధాన్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు.శుక్రవారం ధర్మారం లోని అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మనం రోజు తీసుకునే ఆహారంలో మంచి పోషక విలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సాధికారిత గురించి వివరించడం జరిగింది. అలాగే అంగన్వాడి సూపర్వైజర్ బ్లాండిన మాట్లాడుతూ ఈ పక్షం రోజుల యొక్క కార్యక్రమాలు వాటి యొక్క ముఖ్య ఉద్దేశం గురించి గర్భిణీలకు,బాలింత స్త్రీలకు వివరించారు.అనంతరం ధర్మారం జిల్లా పరిషత్,కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఉన్నత విద్య, చైల్డ్ మ్యారేజెస్,హైజిన్,సేఫ్టీ అండ్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీమతి ఛాయాదేవి ఉపాధ్యాయులు రాజు అంగన్వాడీ టీచర్స్ కళావతి, భాగ్యలక్ష్మి,రమాదేవి,కస్తూర్బా ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మెడికల్ సూపర్వైజర్ విజయ లలిత, ఆశకార్యకర్త లావణ్య,విద్యార్థులు, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల చెంత మురికి కూపాలు!

- **బ్రాహ్మణవాడలో శిథిలమైన డ్రైనేజీలు**
- **మూడేళ్లుగా పట్టించుకోని పురపాలకులు**
- **కమీషనర్‌లు మారిన డ్రైనేజీలు మారలే!**









**పరకాల, మార్చి15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పురపాలక సంఘం 14వ వార్డ్ కౌన్సిలర్ పరిధిలోని బ్రాహ్మణవాడ మురికి కూపాల నిలయంగా మారింది. ఆ ప్రాంతంలోనే చిన్నకేశవ స్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయాలు ఉన్నాయి. అలాగే ఆ ప్రాంతంలోనే ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. దాని ముందు బురద గుంట ఏర్పడి ఉండటంతో భక్తులు విగ్రహ వద్దకు వెళ్లలేని దుస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ఉన్న దేవాలయాల్లో ప్రతిరోజు నిత్యం పూజలు జరుగుతుంటాయని తెలిపారు. కాగా ఆ ప్రాంతంలోని నివాసులు మురికి కుంటల వల్ల దోమల బాధను భరించాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఆ మురికి గుంటల్ని పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేసిన సందర్భాలు లేవని తెలిపారు. ఆ గుంటల మీద దోమల నివారణ కోసం దోమల మందు పిచికారి చేయడం లేదని ఆరోపిస్తున్నారు. మూడేళ్లుగా అవస్థలు పడుతున్న విషయాన్ని ఇద్దరు కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లిన పైపులు వేయలేదు. కనీసం సైడ్ కాలువలు కూడా నిర్మించలేదని స్థానికులు ఆరోపించడం విశేషం. పరకాల పురపాలక సంఘం పరిధిలో శానిటరీ వ్యవస్థ అసమర్థతను చాటుకు మురికి కూపాలు సాక్షాత్కరిస్తుంటాయి. స్వాగతం పలుకుతుంటాయి. బిఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా సైడ్ కాలువ నిర్మాణం చేయకపోవడం, గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో నిర్మించిన డ్రైనేజీ శిథిలమవడం కోసమెరుపు. స్థానికులు జయపాల్, సత్యనారాయణ, లక్ష్మి మోహన్ రావు, రమేష్ బాబు లు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహణ**

**- పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్**




**పెద్దపల్లి జిల్లా, మార్చి 15:(పిసీడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవితో కలిసి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ,జిల్లా వ్యాప్తంగా 7,728 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, వీరి కోసం 45 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా పరిశీలించి విద్యార్థులకు అవసరమైన వసతులను చెక్ చేసుకోవాలని, ప్రతీ పరీక్షా కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్, సిబ్బంది తనిఖీ చేయాలని, విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ వివరాలను అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9–30 గంటల నుంచి మధ్యాహ్నం 12–30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, సైన్స్ పరీక్ష మాత్రం మార్చి 26, 28 తేదీలలో ఉదయం 9–30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని , పరీక్షకు అరగంట ముందు పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్‌సైట్ bse.telangana.gov.inలో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్‌లో త్రాగునీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.10వ తరగతి పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని, ఈ నిబంధన విద్యార్థులకు, పరీక్ష నిర్వహిస్తున్న సిబ్బందికి అందరికీ వర్తిస్తుందని, పరీక్ష హాల్ లోపలికి ఎవ్వరూ సెల్ఫోన్ తీసుకొని వెళ్లవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రం లోనికి అనుమతించే ముందు విద్యార్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన మేర సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష జరుగుతున్నప్పుడు ఫ్లైయింగ్ స్క్వాడ్ చే తనీఖీలు నిర్వహించాలని,ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో వైద్య బృందం అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఎక్కడా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో గల జిరాక్స్ షాపులను పరీక్షా సమయంలో మూసివేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసి వాటా సాధనకు ఖిలాశాపూర్ టు లాల్ ఖిలా

**సూర్యాపేట, మార్చి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్రం ముందు నుండి ఎంతో శ్రమచేసి, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన బి.సి సమాజానికి అటు రాజ్యం లేక ఇటు రాజ్యాంగ హక్కులు లేక బతుకులీడుస్తూ బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనితలు అన్నారు. చట్టసభల్లో వాట సాధన కోసం ఈ నెల ఒకటిన ప్రారంభమైన బి.సి మహా పాదయాత్ర బృందం 15 వ రోజు 284 కిలోమీటర్ల యాత్ర పూర్తి చేసుకొని సూర్యాపేట జిల్లా నాగారం మండలం కేంద్రంతో పాటు పనిగిరి, ఈటూరు గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు. సకల సామాజిక రంగాల్లో సమన్యాయం జరగాలంటే బి.సి లకు చట్టసభల్లో సమాన వాటా దక్కిననాడే సాధ్యమవుతుందని అన్నారు. చట్టసభల్లో బి.సి వాట సాధన కోసం బి.సి వీరుల స్ఫూర్తితో తెలంగాణలో మార్చి ఒకటిన మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభమైన మొదటి దశ మహా పాదయాత్ర 400 కిలోమీటర్లు పూర్తి చేసుకొని ఈ నెల 20 న మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమ ఖిల్లా ఖిలాషాపూర్ లో ముగుస్తుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మొదలయ్యే రెండవ దశ బి.సి దండయాత్ర ఖిలాషాపూర్ టు ఢిల్లీ లాల్ ఖిలా వరకు కొనసాగుతుందని అన్నారు. దేశంలో జరిగిన అన్ని ఉద్యమాల్లో ఎన్నో త్యాగాలు చేసి అసువులు బాసిన చరిత్ర కలిగిన బి.సి లు నేడు బి.సి ల కోసం జరిగే యుద్ధంలో ముందుండాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతరావు పూలే నుండి మారోజు వీరన్న వరకు బి.సి ల విముక్తికోసం ఎన్నో హక్కులు సాధించారని, మండల్ కమీషన్ ద్వారా బి.సి లకు లభించిన రిజర్వేషన్లను కొల్లగొట్టడం కోసం ప్రైవేటీకరణ తీసుకొచ్చారని, అంతంత మాత్రంగా అమలవుతున్న విద్యా రిజర్వేషన్లకు క్రిమిలేయర్ తో అడ్డుకట్ట వేశారని, ఆదిపత్య వర్గాల పేదల పేరుతో రాత్రికి రాత్రే ఇబిసి చట్టం తీసుకొచ్చి బి.సి లకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. మహిళా బిల్లులో బి.సి కోటా లేకుండా చేసిన బిజెపి రాజకీయంగా బి.సి పురుషులను, మహిళలను ఎదగకుండా కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఈ పాదయాత్రతో పాటు భవిషత్ లో జరిగే బి.సి ఉద్యమాలకు బి.సి ప్రజలు, మేధావులు, విద్యార్థులు, మహిళలు, సామాజిక, ప్రగతిశీలవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్ర బృందంలో ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, సూరారపు రమారెడ్డి, చింతలగారి వెంకటస్వామి, పర్వత సతీష్, బాలస్వామి, గడిపె విమల, ఎర్రమల్ల శ్రీను, చెన్న శ్రావణ్ కుమార్, అనంతుల రాంప్రసాద్, కొంగర సుజాత, విశ్వపతి, సుదర్శన్, శ్రీకాంత్ గౌడ్, జలగం సుగుణ, వెంపటి దేవమ్మ, శాంత, సోమమ్మ, ఎడవెల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర బృందానికి నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన అంజయ్య యాదవ్ దంపతులు రాత్రి ఆశ్రయం కల్పించి భోజనం ఏర్పాటు చేసి ఉదయం జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఫనిగిరికి చెందిన గట్టు పెద్ద సత్తయ్య దంపతులు అల్పాహారం అందించి సహకారం అందించారు. ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న బోజనం ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు. కన్నేబోయిన వెంకటయ్య, కన్నెబోయిన రామ్మూర్తి, బయ్య వెంకన్న, జి.సురేష్, పత్తేపురం యాదగిరి తదితరులు మద్దతు పలికారు.

